# సీఎం కేసీఆర్ సభ సక్సెస్



ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ కుటుంబ సభ్యులతో సీఎం కేసీఆర్

భిక్కనూరు/కామారెడ్డి, నవంబర్ 9 : ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ విజయవంతమైంది. స్వచ్ఛందంగా లక్షలాది మంది తరలివచ్చిన జనంతో సభా ప్రాంగణం కిక్కిరిసింది. కేసీఆర్ సందేశాన్ని వినేందుకు మహిళలు, యువతులు, వృద్ధులు తరలివచ్చారు. కామారెడ్డి నియోజకర్గ పర్యటనలో భాగంగా సీఎం కేసీఆర్‌కు ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ ఆతిథ్యం ఇచ్చారు. తన నివాసంలో భోజనాన్ని ఏర్పాటు చేశారు. అంతకముందు జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణకు హెలికాప్టర్‌లో వచ్చిన సీఎంకు విప్ స్వాగతం పలికారు. అక్కడి నుంచి సీఎం కాన్వాయి నేరుగా విప్ ఇంటికి చేరుకోగా గంప గోవర్ధన్ సతీమణి రాణి,కొడుకు గంప శశాం క్, కోడలు సీఎంకు సంప్రదాయ బద్ధంగా ఆహ్వానించారు. అనంతరం కామారెడ్డి పుర ప్రముఖులతో సమావేశమై పలు విషయాలపై చర్చించారు.





స్పీకర్ పోచారం, ఎమ్మెల్యే సురేందర్‌తో మాట్లాడుతున్న కేసీఆర్



కేసీఆర్ ప్రసంగానికి జై కొడుతున్న మహిళలు



నృత్యాలు చేస్తున్న కళాకారులు



బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు



బైకు ర్యాలీగా తరలిన రాజంపేట బీఆర్ఎస్ నాయకులు

## కేసీఆర్ సభకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

బీబీపేట్/దోమకొండ/రాజంపేట, నవంబర్ 9 : కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సీఎం కేసీఆర్ సభకు బీబీపేట్‌తోపాటు మాందాపూర్, జనగామ, ఇస్సానగర్, మల్కాపూర్ తదితర గ్రామాల నుంచి ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు తదితరులు తరలివెళ్లారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. దోమకొండ మండలంలోని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయడం కోసం తరలివెళ్లారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. భిక్కనూరు, రాజంపేటతోపాటు అన్ని గ్రామాల నుంచి కామారెడ్డిలో నిర్వహించిన ప్రజా ఆశ్వీర్వాద సభకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.

## జోరుగా కొనసాగుతున్న ప్రచారం

బీబీపేట్/దోమకొండ, నవంబర్ 9 : బీబీపేట్‌తోపాటు మాందాపూర్, యాడారం, ఉప్పర్‌పల్లి, ఇస్సానగర్, మల్కాపూర్, కోనాపూర్ తదితర గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. కామారెడ్డి నియోజకవర్గంలో పోటీచేస్తున్న సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రచారంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. దోమకొండతోపాటు అంచనూర్, అంబారీపేట్, ముత్యంపేట్, గొట్టిముక్కుల తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.



దోమకొండలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ఆరో రోజు 31 నామినేషన్లు

కామారెడ్డి, నవంబర్ 9 : కామారెడ్డి జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో గురువారం 28 మంది 31 నామినేషన్లు దాఖలు చేసినట్లు కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ తెలిపారు. కామారెడ్డి నియోజకవర్గంలో 12 మంది అభ్యర్థులు 14 సెట్ల నామినేషన్లు, జుక్కల్ నియోజకవర్గంలో 10 మంది అభ్యర్థులు ఒక్కో సెట్ చొప్పున నామినేషన్ వేశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఆరుగురు అభ్యర్థులు ఏడు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు. పోటీ చేస్తున్న అభ్యర్థులకు సంబంధించిన ఆస్తులు, అప్పులు, నేరచరిత్ర వివరాలను ఎప్పటికప్పుడు ఆయా రిటర్నింగ్ అధికారులు కార్యాలయ నోటీసు బోర్డులపై ఉంచడంతోపాటు ఎన్నికల కమిషన్ అధికారిక వెబ్‌సైట్‌లో ఆప్‌లోడ్ చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలను affidavit.eci.gov.in ప్రత్యేక వెబ్‌సైట్‌లో చూడవచ్చని అన్నారు. కామారెడ్డి సెగ్మెంట్‌లో భారత రాష్ట్ర సమితి నుంచి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రెండు సెట్లు వేసినట్లు తెలిపారు. మొత్తం ఆరు రోజుల నుంచి 100 నామినేషన్లు దాఖలు అయ్యాయని అన్నారు.

## ఘనంగా నేషనల్ లీగల్ సర్వీసెస్ డే




మాట్లాడుతున్న జిల్లా న్యాయమూర్తి ఎస్ఎన్ శ్రీదేవి

కామారెడ్డి, నవంబర్ 9 : జిల్లా కేంద్రంలోని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో నేషనల్ లీగల్ సర్వీసెస్ డే సందర్భంగా జిల్లా కోర్టులో గురువారం వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా న్యాయమూర్తి ఎస్ఎన్ శ్రీదేవి హాజరై మాట్లాడుతూ.. దేశంలో అట్టడుగున ఉన్న సామాజిక, ఆర్థిక వర్గాలకు చెందిన వ్యక్తులకు సమర్థమైన, ఉచిత న్యాయ సహాయాన్ని అందించడం లీగల్ సర్వీసెస్ చట్టం ముఖ్య ఉద్దేశమని అన్నారు. వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్‌ను ఏర్పాటు చేయాలని చట్టంలో పేర్కొన్నారని చెప్పారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి, అడిషనల్ జిల్లా న్యాయమూర్తి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్, జూనియర్ సివిల్ జడ్జి భార్గవి, అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జడ్జి హారిక, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, సీనియర్ అడ్వకేట్ రాజగోపాల్‌గౌడ్, నంద రమేశ్, దామోదర్, జ్యుడిషియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భుజంగరావు, జిల్లా కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ వెంకట్ రెడ్డి ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూపరింటెండెంట్ చంద్రసేన్ రెడ్డి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐడీబీఐ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి



ఐడీబీఐ బ్యాంక్‌ను ప్రారంభిస్తున్న బ్యాంక్ జోనల్ హెడ్ హైదరాబాద్ జోన్ సీజీఎం శరత్ కామత్, డిప్యూటీ జోనల్ హెడ్ వాసుదేవన్

కామారెడ్డి, నవంబర్ 9 : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో ఐడీబీఐ బ్యాంకును బ్యాంక్ జోనల్ హెడ్, హైదరాబాద్ జోన్ సీజీఎం శరత్ కామత్, డిప్యూటీ జోనల్ హెడ్ వాసుదేవన్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హైదరాబాద్ జోన్ కింద కామారెడ్డి శాఖ 101వ బ్రాంచ్ ప్రారంభించుకో వడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలు ఈ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం బ్యాంకు మేనేజర్‌గా వెంకటేశ్ బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో హైదరాబాద్ రీజినల్ హెడ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ హసీం, ఆర్కే కళాశాల కరస్పాండెంట్ జైపాల్ రెడ్డి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.